సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

TS-20-0147370

# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 7 సంచిక 198

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

శనివారం | 20 డిసెంబర్ | 2025 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA





# ప్రజా పోరాటాల్లో వీరుడు...

# సమాజ సేవలో ఇంద్రుడు





## సాయం కోరి ఎవరొచ్చినా ఆపన్న హస్తం అందించే వీరేందర్



ఎప్పుడొచ్చాం అన్నది కాదు...జనం గుండెల్లో చోటు సంపాదించామా లేదా అన్నదే పాయింట్.చాలా మంది రాజకీయ నేతలు ఉంటారు. అందులో కొందరు మాత్రమే జనానికి దగ్గరి బంధువులైపోతారు. ఎందుకంటే అనుక్షణం వారు జనంతోనే ఉంటారు. జనం కోసమే అడుగులు వేస్తారు. జనానికి నచ్చే...జనం మెచ్చే పనులు చేయడమే తమ ప్రవృత్తిగా చేసుకుంటారు. అటువంటి వారిని జనం కూడా గుండెల్లో దాచుకుంటారు. అటువంటి అరుదైన యువ నాయకుడు





కొలాను వీరేందర్ రెడ్డి. ప్రజాజీవితంలో ఉండడం అనేది పూర్వ జన్మ సుకృతం అన్నది వీరేందర్ రెడ్డి ఫిలాసఫీ. మనల్ని నమ్ముకున్న ప్రజలకోసం ఎందాకైనా వెళ్లాలనే కసి ఆయన అణువణువులో నిండి ఉంది.ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్లు అడక్కుండానే మనకి చేతనైన సాయం చేయాలనే తత్వం. ఓ సమస్య ఉందన్నా అని ఎవరన్నా వచ్చి అడగడం ఆలస్యం ఉదారంగా చిరునవ్వు చెదరకుండా సాయం చేయడం ఆయన హాబీ. మానవత్వాలు.. దయా దాక్షిణ్యాలు..ఔదార్యాలు ఎవరో నేర్పితే వచ్చేవి కావు. అవి స్వతహాగా రక్తంలో ఉండాలి. ఈ లక్షణాలన్నీ తన డిఎన్ఏ లోనే ఉన్నాయి కాబట్టే కొలాను వీరేందర్ రెడ్డి భిన్నమైన రాజకీయ నేతగా జనంతో మమేకం అవుతూ ముందుకు సాగుతున్నారు.







## ఇరవై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో

# ఎన్నో మైలు రాళ్లు

### ప్రజాసంక్షేమం..అభివృద్ధి అనే జోడుగుర్రాల బండిపై స్వారీ
















ప్రజల జీవితాలు అర్థం చేసుకున్న వాళ్లే ప్రజాజీవితంలో రాణించగలుగుతారు. ముఖ్యంగా జనం మనసుల్లో చోటు సంపాదించగలరు. చదువుకునే రోజుల నుంచే చుట్టూరా ఉన్న సమాజాన్ని గమనించడం అలవాటైంది వీరేందర్ కు. తండ్రి కూడా ప్రజాజీవితంలోనే ఉండడంతో తండ్రి అడుగు జాడలను నిశితంగా గమనించడం మొదలెట్టాడు. అలా చాలా చిన్న వయసులోనే రాజకీయ ఆరంగేట్రం చేశారు. కొలాను వీరేందర్ రెడ్డి తండ్రి అప్పట్లో తెలుగుదేశం





పార్టీలో ఉండేవారు. 2006లో వీరేందర్ కూడా తెలుగుదేశం పార్టీలో చేరి రాజకీయ జీవితం ఆరంభించారు. 2007లోనే ఎన్నికల బరిలో దిగారు. బాచుపల్లి పంచాయతీ నుండి వార్డు మెంబర్ గా పోటీ చేసి మొదటి ఎన్నికలోనే విజయం సాధించారు. పులి కడుపు పులే పుడుతుందని వీరేందర్ ను చూసి బంధుమిత్రులు మురిసిపోయారు. వార్డు మెంబర్ కావడమే కాదు తొలి సారి గెలిచిన వెంటనే ఉప సర్పంచ్ అయ్యారు. అయిదేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగారు. 2014లో రెండో సారి బాచుపల్లి పంచాయతీ నుండే వార్డు మెంబర్ గా గెలిచారు. 2018 వరకు ఆ పదవిలో ఉంటూ ప్రజలకు తల్లో నాలికలా వ్యవహరించారు. 2018 తర్వాత రెండేళ్ల గ్యాప్ 2020లో నిజాంపేట కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు కార్పొరేటర్ అయ్యారు. ఆ ఎన్నికల్లో తనకు టికెట్ రావడానికి కారణం బి.ఆర్.ఎస్.నేత ఎమ్మెల్సీ శంభీపూర్ రాజే కారణమన్నారు వీరేందర్ రెడ్డి. శంభీపూర్ రాజు తనను ప్రోత్సహించి గెలిపించడమే కాకుండా ఆ తర్వాత తన డివిజన్ లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఎంతో సహకరించారని ఆయన ఆశీస్సులతోనే తాను ఎన్నో మంచి పనులు చేయగలిగానని వీరేందర్ అంటారు. 2025లో కాంగ్రెస్ లో చేరారు వీరేందర్ రెడ్డి.












# కార్పొరేటర్ అయ్యారు.. కరోనా మహమ్మారి వచ్చింది

## పూటగడవని నిరుపేదలకు పట్టెడన్నం పెట్టే అవకాశం వచ్చింది



కార్పొరేటర్ గా ఆయన గెలిచన కొత్తలోనే ప్రపంచాన్ని కరోనా భయపెట్టింది. ప్రపంచ దేశాలతో పాటు మన దేశమూ సంక్షోభంలో కూరుకుపోయింది. తన డివిజన్ లో వేలాది మంది కూలీ నాలీచేసుకునే నిరుపేదలకు రెక్కాడితే కానీ డొక్కాడని బడుగులకు పనులు లేవు. తిండానికి ఇంట్లో గుప్పెడు బియ్యం లేవు. ఇటువంటి పరిస్థితుల్లో కొలాను వీరేందర్ రెడ్డి వారిని ఆదుకోవడం సామాజిక బాధ్యతగా గుర్తించారు. అందులోనూ చాలా మంది వివిధ రాష్ట్రాల నుంచి కూలీ నాలీ పనుల కోసం వలస వచ్చిన వారు ఉన్నారు. వారిని ఆదుకోడానికి ఎవరూ లేరు. కొలాను వీరేందర్ రెడ్డి ఈ కష్టసమయంలో పేదలకు పప్పులు,బియ్యం, నూనె వంటి నిత్యావసర సరుకులను తన సొంత ఖర్చులతో పంచిపెట్టారు. అదే విధంగా వ్యాధి తీవ్రంగా ఉన్న ఆ భయానక సమయంలో శానిటైజర్లు, మాస్కులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. పొరుగు రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కూలీలకు నిత్యం భోజనాలు కూడా పెట్టించారు వీరేందర్ రెడ్డి. ఇవన్నీ కూడా తన సొంత డబ్బుతోనే వ్యక్తిగత హోదాలోనే చేశారు వీరేందర్ రెడ్డి. తన జీవితంలో తనకు అత్యంత సంతృప్తినిచ్చిన సేవ ఇదే అంటారు వీరేందర్ రెడ్డి.
















# చేతిలో అధికారం ఉంటే ప్రజలకు ఏ లోటూ రానీయకూడదు

## పదవులు ఉండేవి తమ పరిధిలో అభివృద్ధి ఫలాలు కాయించడానికే

కార్పొరేటర్ పదవి వచ్చింది. అది ప్రజలు ఇచ్చిన పదవి అని వీరేందర్ నమ్ముతారు. అందుకే ఆ పదవి వల్ల ఒనగూడే అధికారం ఆ ప్రజలకు మేలు చేసేందుకే వినియోగించాలని ఆయన భావించారు. అందుకే తన డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో ప్రజలకోసం ఏం చేయాలా అని




ఆలోచించారు.

ఆయన పదవిలోకి వచ్చే నాటికి కొన్ని కాలనీల్లో రోడ్లు లేవు. వర్షాకాలం వచ్చిందంటే గుంతలు పోయిన ఆ రహదారిలోకి ఎవరూ వచ్చేవారు కారు. స్విగ్గీ లాంటి సర్వీసులు అందించే వారు కూడా మెయిన్ రోడ్ దాకానే వచ్చేవారు. ప్రజలు అక్కడ దాకా వచ్చి ఆ సరుకులు తీసుకెళ్లాల్సి వచ్చేది. అందులోనే వీధి దీపాలు ఉండేవి కావు. రాత్రయితే నరకంగా భయం భయంగా ఉండేది. అందుకే కార్పొరేటర్ కాగానే ఆయన వీటిపై దృష్టి సారించారు. అద్భుతమైన సీసీ రోడ్లు వేయించారు. సీసీ కెమెరాలు పెట్టించారు. బాచుపల్లిలో ఇపుడు అద్భుతంగా పనిచేస్తోన్న డ్రైనేజీ వ్యవస్థ వీరేందర్ రెడ్డి హయాంలో ఆయన చొరవతో



నిర్మించిందే. ఇక కాలనీల్లో వివిధ వర్గాలు, కులాలకు అవసరమైన చిన్నా చితకా పనులు కూడా చేసి పెట్టేవారు. పార్కుల సుందరీకరణ , రక్షిత మంచినీటి సదుపాయాలకు ప్రాధాన్యతను ఇచ్చారు. ఏ కాలనీలో ఏ సమస్య ఉన్నా ఎవరొచ్చి ఏది అడిగినా ప్రభుత్వ పరంగా దగ్గరుండి చేయించేవారు. ఇందుకోసం పార్టీలకు అతీతంగా అధికారంలో ఉన్న వారిని బతిమాలి బామాలి వారి వెంట పడి మరీ సాధించుకునేవారు. ఇలా చేశారు కాబట్టే బాచుపల్లి ప్రాంతంలో వీరేందర్ రెడ్డి పేరు ఇంటింటా మార్మోగుతూ ఉంటుంది.





### చేసిన మంచి పనులే ప్రజాదరణ ఇస్తాయి

అధికారాన్ని వినియోగించి సాయం చేయడం ఒక ఎత్తు అయితే. వ్యక్తిగతంగా తన జేబులోంచి డబ్బులు తీసి చుట్టూరా ఉన్న కాలనీ వాసులకు సాయం చేయడంలో వీరేందర్ స్టైలే వేరు. ఎవరింట్లో పెళ్లి ఉన్నా..ఆర్థికంగా సాయం అందిస్తారు. ఎవరైనా ఇల్లు కట్టుకుంటోంటే తోచిన సాయం చేస్తారు. ఆరోగ్య సమస్యలతో ఉన్నవారిని ఆసుపత్రిలో



చేర్పించి వైద్యం ఖర్చులు భరిస్తారు. ఓ సారి పక్క డివిజన్ లో ఓ ఇంట్లో ఒకరికి సుస్తీ చేసింది. వీరేందర్ రెడ్డిని అడిగితే సాయం అందుతుందని ఎవరో చెప్పారు. అంతే వీరేందర్ రెడ్డికి ఫోను చేశారు బాధితులు. విషయం తెలుసుకున్న వీరేందర్ రెడ్డి వెంటనే వారికి అవసరమైన సాయాన్ని అందించారు. ఇటువంటి ఘటనలు కొల్లలు. తన సొంత డివిజన్ లో పేదల సంగతి అయితే చెప్పాల్సిన అవసరమే లేదు. అన్నా నాకీ సాయం కావాలి అని అడగడం ఆలస్యం క్షణాల్లో సాయం అందిచేస్తారు. రేపు రా మాపురా అని వాయిదాలు వేయడాలు తిప్పించుకోడాలు ఉండనే ఉండవు. త్వరలో జి.హెచ్.ఎం.సి. ఎన్నికలకు నగారా మోగనుంది. ఈ సారి అవకాశం వస్తే బాచుపల్లి నుంచి కానీ మరేదన్నా డివిజన్ నుంచి కానీ పోటీ చేయడానికి వీరేందర్ రెడ్డి సిద్ధంగా ఉన్నారు. ప్రజలకు ఏం పిలుపునిస్తారని అడిగితే ఆయన ఒకటే చెప్పారు.





నా గురించి ప్రజలకు ఏం చెప్పాలి? నేను చేసిన పనులే మాట్లాడాలి. ప్రజలు నా ఆత్మబంధువులు. నేనేంటే..నేనెలా పనిచేస్తానో..అందరికీ





అన్ని వేళలా అందుబాటులో ఉంటానా లేదా అన్నది అందరికీ తెలుసు. ప్రజలకు ఒక సారి నమ్మకం గురి కుదిరితే ఏ నేతనూ వారు విడిచి పెట్టరన్ననమ్మకం నాకుంది. అని వీరేందర్ రెడ్డి ఎంతో వినయంగా నిజాయితీగా చెప్పారు.వచ్చే ఎన్నికల్లో తాను గెలిస్తే ఈ సారి అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కిస్తానని ఆయన భరోసా ఇస్తున్నారు.

అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405